# '84 రక్షాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

సాయంత్రం 5.05 నిమిషాలు.

పన్నెండవ ఫ్లోర్ అది, ఆ బిల్డింగ్‌లో

చివరి ఫ్లోర్ కూడా అదే!

క్రిందకు వెళ్ళిన లిఫ్ట్ పైకి రావడానికి పట్టేకాలం, కనీసం రెండు నిమిషాలు.

'లిఫ్ట్ ఇండికేటర్'లో క్రిందికి వాలిన బాణం గుర్తు యింకా ఎర్రగానే వుంది.

ఆ సాయంత్రపు నీరెండ గచ్చుమీద పలచగా వుంది.

తెరచుకోని లిఫ్ట్ తలుపులు.

వదలని లిఫ్ట్ తలపులు.



సి. హెచ్. రాంప్రసాద్

ఎ. వి. అయ్యప్పరెడ్డి

వీలైనంత త్వరగా క్రిందకు పోవాలనే తపన.

అక్కడ నిరీక్షిస్తున్న గుంపులో అందరికీ తెలుసు. ఆ లిఫ్ట్ రావలసిన టైమ్ కంటె ఒక్క క్షణం ముందు రాదని. కానీ. కొన్ని జతల కళ్ళ అసహనపు చూపులు.

"ఇండికేటర్"లో బాణం గుర్తుమారింది. లిఫ్ట్ పైకి బయలుదేరిందన్న సంకేతంగా.

ఒక్కసారి చిన్న కలవరం.

జారిపోయిన పయిటలు వాటి స్థానం చేరుకొన్నాయి.

చేజారిన బ్యాగ్‌లు భుజాల బిగుసుకొన్నాయి.

రజని అసహనంగా గడియారం కేసి చూసింది. 5-07 నిమిషాలు ఎలక్ట్రానిక్ వాచిలో నిముచ్చపైన అంకెలు

కవర్‌ను పర్స్‌లో సర్దుకొని. ఆ రోజు యింటికి తీసుకువెళ్ళవలసిన పుస్తకాలు తీసుకుని గదిలోంచి బయటకు నడిచింది

పొడవైన కారిడార్. దాని చివర లిఫ్ట్. లిఫ్ట్ తలుపులు తెరుచుకున్నాయి

జారిపోతున్న పుస్తకాలు సర్దుకొంటూ పరుగులాంటి నడకతో లిఫ్ట్‌వైపు దారి తీసింది.

లిఫ్ట్ తలుపులు మూసుకుంటున్నాయి.

రజని లిఫ్ట్‌లోకి అడుగు వేయబోయింది.

ఒక్క క్షణం–

బలంగా చె[illegible] లా[illegible]న యింది!

లిఫ్ట్ తలుపులు మ[illegible]

"ఇండికే[illegible] గుర్తు మారింది.

* * *

లిఫ్ట్ నిండుగా వుంది.

ప్రతి రోజూ కొన్ని వందల మందిని పైకి, క్రిందకు చేర్చే లిఫ్ట్‌కు అలసట లేదు.

కానీ ఆ రోజు "మీరా"కు "అలసటగా వుంది. మేరీ కళ్ళ క్రింద ఎప్పటిలాగే నల్లటి చారలు.

# సమాచారమ్

## ఎక్స్‌రే అవార్డు బహూకరణ

అమలాపురం ఎక్స్‌రే పబ్లిషర్స్ ఆధ్వర్యంలో రక్తాక్షిఉగాది సాయంత్రం 6 గంటలకు స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్లో ఎక్స్‌రే అవార్డు బహూకరణ సభ జరిగింది. ఈ సభకు స్థానిక కళాశాల కోశాధికారి, సాహితీబంధు శ్రీ ఆర్ పి.యస్. సూర్యనారాయణరాజు అధ్యక్షత వహించగా, లైన్సు క్లబ్ మాజీ గవర్నరు శ్రీ జె.వి.జి.ఆర్. భానో సభను ప్రారంభించారు. ఈ సభలో "ఆంధ్రజ్యోతి" సచిత్ర వారపత్రిక సంపాదకులు శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని తమ విదేశీ పర్యటన అనుభవాలతో పాటు, నేటి సాహిత్యం—పత్రికా పరిధిలో రచనా వ్యాసంగం ఆధునిక కవితారీతుల గురించి ప్రసంగించారు. అనంతరం స్థానిక వైద్యులు డాక్టర్ పి. చిరంజీవిరాజు అవార్డు గ్రహీత డాక్టర్ దేవరాజు మహారాజును అభినందించి ఆయనకు అవార్డు బహూకరించారు. 1983వ సంవత్సరపు అవార్డు బహూకరించబడిన కవిత విశ్వశక్తి పై శ్రీ ద్వా.నా. శాస్త్రి, శ్రీ కె. వెంకటేశ్వరరావు, శ్రీ బి.వి.రమణమూర్తి వ్యాఖ్యానించారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ దేవరాజు మహారాజు సభకు కృతజ్ఞతలు తెలిపి కవితాగానం చేశారు. చివరగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియచేశారు. డాక్టర్ బాలాంత్రపు శ్యామలరావు స్వాగతం పలికిన ఈ సభ శ్రీ జి.ఎస్.వి. రవికృష్ణ వందన సమర్పణతో ముగిసింది.

## మహాకవికి అశ్రు నైవేద్యం

మహాకవి శ్రీశ్రీ ప్రథమ వర్ధంతి సందర్భంగా అమలాపురం ఎక్స్‌రే పబ్లిషర్స్ ఆధ్వర్యంలో నడపబడుతున్న "ఎక్స్‌రే" మాసపత్రిక మే, జూన్ సంచికలు "మహాకవికి అశ్రు నైవేద్యం" పేర ప్రత్యేక సంచిక కవితలతో వెలువడుతుంది. పాఠకులు, అభిమానులు గమనించవలసిందిగా పబ్లిషర్స్ విజ్ఞప్తి చేశారు.

సాంబశివరావు బుగ్గన కిళ్ళీలో మార్పు లేదు.

సులోచనలో రోజూలాగే "ఫ్రిజ్" నుంచి తీసిన ఆపిల్ పండు మిస మిసలు.

పైన చిరుశబ్దం చేస్తూ తిరుగుతున్న ఫ్యాన్.

అందరి మొహాలు యిముడ్చుకోలేక పోతున్న అద్దం.

ఎయిర్-ఇండియా వారి "మహారాజు" స్వాగతపు స్టిక్కర్.

ఎక్కడా మార్పు లేదు.

లిఫ్ట్ ఎక్కడా ఆగడం లేదు.

"ఆమె ఎందుకు అకస్మాత్తుగా ఆగిపోయిందో?"

"మీరా" అలసటను పెంచిన కారణం.

"నెల రోజుల నుంచి ఈ రోజు కోసం ఎంత ఎదురు చూశాను?"

"ఈ రోజు తప్పకుండా అడగాలనుకున్నాను. ఈ రోజు కాకుండా మరో రోజైతే ఏం బాగుంటుంది?

"మీరా" మనసులో ఆలోచనలు.

లిఫ్ట్ గ్రౌండ్ ఫ్లోర్ చేరింది.

"ఏమండీ మీర్ ఖాసిం ఆలీగారూ! ఆలోచనాగ్రస్తులై వున్నారు. ప్రక్కకు తప్పుకుంటారా?"

నాటకాల పిచ్చి నారాయణరావు మాటలకు "మీరా" ఈ లోకంలోకి వచ్చాడు

"కుర్రాడు ప్రేమలో పడ్డాడేమో!" యథాలాపంగా మేరీ విసురు విసిరింది.

లిఫ్ట్ తలుపులు తెరుచుకున్నాయి.

సులోచన మల్లెపూల వాసనలు యింకా మత్తుగానే ఉన్నాయి.

లిఫ్ట్ మళ్ళీ పైకి బయలుదేరింది.

*       *       *

"మీ పేరు తెలియదు. మిమ్మల్ని పిలుద్దామంటే "

"........"

ఆ పరిస్థితుల్లో అలా చెయ్యవలసి వచ్చింది.

"........"

"మీకు ఏదైనా ఇబ్బంది కలిగిస్తే.... క్షమించండి...."

శివం నొచ్చుకొంటూ నసిగాడు.

రజని కళ్ళార్పకుండా అతని కళ్ళలోకి చూసింది.

"నో! నో! అలాంటిదేం లేదు. మీరు చేసినదానికి నేనే మీకు థ్యాంక్స్ చెప్పాలి!"

"మీరు నన్ను క్రాస్ చేశారు. లిఫ్ట్ వైపు హడావుడిగా వెళ్తున్నారు. ఆ హడావుడిలో పర్సు జారిపోయినట్లు మీరు గమనించలేదు."

"ఇందులో నా మొదటి నెల జీతం వుంది "

రజని కళ్ళల్లో తృప్తి.

"మిమ్మల్ని ఎప్పుడూ ఈ కాంప్లెక్స్‌లో చూడలేదు. మీరు...." "రజని. నెల రోజుల క్రితమే ఇక్కడ స్టెనోగా చేరాను. మా ఆఫీసు ఇదే ఫ్లోర్‌లో ఈస్ట్ బ్లాక్."

"నా పేరు శివం. ఇదే ఫ్లోర్‌లో వెస్ట్ బ్లాక్‌లో మా ఆఫీసు."

లిఫ్ట్ మళ్ళీ పైకి వచ్చింది.

"సాబ్! మీరూ వస్తున్నారా?" లిఫ్ట్ బాయ్ "మీరా" పిలుపు.

ఇద్దరూ లిఫ్ట్ వైపు నడిచారు.

*       *       *

లిఫ్ట్ తలుపులు మూసుకున్నాయి.

అద్దంలో చిరుగాలికి ఎగిరే రజని ముంగురులు అందంగా కనుపిస్తున్నాయి.

శివం 'టై'ని ఒకసారి సరి చేసుకున్నాడు.

"మీరా" ఒక ప్రక్కకు ఒరిగిన టోపీని సర్దుకున్నాడు.

"ఈ రోజే అడగాలి! లేకుంటే ఈ రాత్రికి వేసుకున్న ప్రోగ్రాం పూర్తిగా పాడయిపోతుంది "

"అడిగితే కాదనదన్న నమ్మకం వుంది!"

రజని కళ్ళలోకి చూశాడు "మీరా."

ఆమె కళ్ళలో ఎప్పటిలాగే చెదరని నిశ్చలత. నవ్వీ నవ్వనట్లున్న పెదాల పొందిక.

ఆమె మొహంలో ఆకర్షణకు కారణం ఏమిటన్నట్లు అద్దంలో ఆమె మొహం చూస్తుండిపోయాడు శివం.

లిఫ్ట్ ఎక్కడా ఆగడంలేదు.

"మేడం....!" మీరా పిలిచాడు.

ఏమిటన్నట్లు చూసింది రజని.

"ఈ రోజు మిమ్మల్ని ఒకటి అడగాలనుకుంటున్నాను."

రజని చూపుల్లో ఆశ్చర్యం.

శివం కూడా ఆశ్చర్యంగా చూశాడు.

"ఏమిటి....? అడుగు....?"

"ఈ రోజు మీరు నాకు పది రూపాయలివ్వాలి."

మనసులోని మాట చెప్పాడు మీరా.

ఎందుకన్నట్లుగా చూసింది రజని.

శివం సన్నగా నవ్వుకున్నాడు

"ఇక్కడ ఆఫీసుల్లో కొత్తగా చేరిన అయ్యగార్లు అమ్మగార్లు మొదటి నెల జీతం తీసుకున్నాక నాకు పదిరూపాయలివ్వడం మామూలు మేడం!"

'అలాగా' అన్నట్లు చూసింది రజని.

"మేడం! మీరు పదిరూపాయలిస్తారని. రాత్రికి సినిమా ప్రోగ్రాం కూడా పెట్టుకున్నాను."

"ఏమండీ!" ఈ 'మామూలు' మామూలేనా?"

"మామూలే" అన్నట్లు నవ్వాడు శివం.

రజని పళ్ళు తెరిచి పది రూపాయల్చింది.

మీరా మొహం సంతోషంతో వెలిగింది.

"థ్యాంక్యూ మేడం!"

చిన్నగా నవ్వి తలవూపింది.

రజని, శివం బయటకు నడిచారు.

*    *    *

ఉదయం 9-45 నిమిషాలు.

లిఫ్ట్ దగ్గర మెట్ల పక్కనచిన్నగుంపు

అందరి మొహాల్లో ఆశ్చర్యం తొంగి చూస్తుంది నిన్నటివరకు బాగానే వుంది. ఎప్పుడు జరిగిందో యిది?

లిఫ్ట్ తలుపులు తెరుచుకున్నాయి.

బిలబిలమంటూ అందరూ లోపలకు నడిచారు.

మీరా మొహంలో ఉదయపు హుషారు

ఓడోనిల్ వగరు వాసన లిఫ్ట్‌లో

ఆ రోజు సులోచన యింకా రాలేదు.

లిఫ్ట్ తలుపులు మూసుకున్నాయి

లోపలికి అడుగుపెట్టేముందు తాలూకు "ఆశ్చర్యం" సంభాషణగా పుంజుకుంది.

"ఈ రోజు దేశంలో "ప్రాణానికి" రక్షణ లేకుండా పోయింది! ఇలా బయటకు వెళ్ళి, తిరిగి ప్రాణంతో ఇంటికిచేరుకుంటా మన్న ధైర్యం లేదు"

పదో ఫ్లోరు పద్మనాభం నిశ్శబ్దాన్ని ఛేదస్తూ పలికాడు.

"అసలు ఇది సహజమైన చావు కాదు. ఖచ్చితంగా ఎవరో చంపారు"

సంభాషణ మారుస్తూ అన్నది సుకన్య.

"చంపకపోతే నోటి దగ్గర ఆ రక్తపు మరకలేమిటి?"

అనుమానాన్ని బలపరిచింది మేరీ.

"అసలు చంపవలసిన అవసరం ఎవరికొచ్చింది? ఎందుకొచ్చింది?"

తనూ మాటలు కలిపాడు. 'మీరా'.

లిఫ్ట్ పన్నెండవ ఫ్లోర్ చేరింది.

రజని, శివం బయటకు నడిచారు.

శివం రజనికేసి చూసి చిన్నగానవ్వాడు.

ఆ నవ్వు "చచ్చిపోయిన ఓ కుక్కపిల్ల గురించి ఎందుకీ వాదన?" అన్నట్లుగా వుంది.

*    *    *

"ఈ రోజు మిమ్మల్ని ఒకటడగాలనుకుంటున్నాను."

"ఏమిటో అది?" చిన్నగా నవ్వి అంది రజని.

మీరా కూడా కుతూహలంగా చూశాడు శివం మొహంలోకి.

"మీరా! లిఫ్ట్ ఆపు" వున్నట్టుండి అన్నాడు శివం.

మీరా లిఫ్ట్ ఆపాడు"ఎందుకో"అన్నట్లు.

"రండి!" పిలిచాడు శివం

రజని. శివాన్ని అనుసరించింది.

శివం మెట్లవైపు దారితీశాడు

"ఈ రోజు ఎండ బాగా ఎక్కువగా వుంది" మెట్లు దిగుతూ అన్నాడు.

"ఊ."మౌనంగా మెట్లు దిగుతున్నారు.

నాలుగవ ఫ్లోర్ దాటిపోయింది

శివం తనని ఎందుకు రమ్మన్నాడో అర్థం కాలేదు.

"లిబర్టీలో మంచి సినిమా వచ్చింది చూశారా?"

"చూడలేదు"

"ఈ రోజు చూడండి! మంచి సినిమా."

గ్రౌండుఫ్లోర్ చేరుకున్నారు.

రజనికి కాళ్ళు పీకుతున్నాయి

శివం 'స్టాండ'లో నుంచి మోటార్ సైకిల్ తీసి స్టార్ట్ చేశాడు.

'ఏమిటీ మనిషి!' అన్నట్లున్నాయి రజని చూపులు.

రజని ప్రక్కగా మోటార్ సైకిలు ఆపాడు

"రజనీ! ఐ లవ్ యూ!"

" " "రజనీ!—"

" శివం! ఆ ఇంజన్ ఆఫ్ చేస్తారా కొద్ది సేపు" చిరుదరహాసాన్ని పెదవుల్లో బిగిస్తూ అంది రజని

"అటు చూడండి ఒకసారి!" కుడిచేయి చాపి చూపుడు వేలితో చూపించింది

కొ ద్ది దూ రం ... ద్దు మధ్యగా కన్పిస్తుంది రోడ్ సిగ్నల్స్ స్తంభం

అటుగా చూసిన శివానికి అర్థమయింది వెంటనే. ఎదురుగా గ్రీన్ సిగ్నల్.

*    *    *

అందమైన రాత్రి.

శివం మంచం మీద గోడకు చేరగిలబడి కూర్చున్నాడు.

కాళ్ళు పైకి పెట్టుకుని, మోకాళ్ళ చుట్టూ చేతులు కట్టుకొని కూచుంది రజని.

తలను మోకాళ్ళపై ఆనించి శివం కళ్ళలోకి చూసింది

"రజనీ!నిన్ను మోసం చేస్తాననుకుంటున్నావా?"

"చాలా....చాలా....పాత డైలాగు ..."

"మరి! పెళ్ళెప్పుడు చేసుకుందాం?"

మెత్తటి చిరునవ్వు ఆమె బుగ్గల్లోకి పాకింది.

శివం లేచి చెదిరిన దుప్పటిని విదిలించాడు.

రాలిన గులాబీరేకులు ఫ్యాన్ గాలికి గదంతా పరుచుకున్నాయి.

*    *    *

సంధ్యా సమయం

హాల్లో సోఫాలో కూర్చొని వారపత్రిక చూస్తుంది రజని

బాబు యింకా రాలేదు.

వాడు వచ్చే టైమయింది.

కాలింగ్ బెల్ మ్రోగింది.

రజని ఆత్రంగా తలుపులు తీసింది.

ఎదురుగా శివం.

"ఏమిటో విశేషం....ఈ రోజు అప్పుడే వచ్చారు?"

"ఈ రోజు... నిన్ను........నిన్ను....."

నడుము చుట్టూ చేతులు వేసి గట్టిగా హత్తుకున్నాడు.

"మమ్మీ....!"

శివాన్ని ప్రక్కకు తోసి రజని లోపలికి పరుగు తీసింది సిగ్గుతో.

●

గమనిక :

[కథకంటూ సంబంధించి సస్పెన్సు ఏమీ లేకపోయినా, ఒక మామూలు కథను రాసినా, "సస్పెన్సు కథల శీర్షిక" క్రింద ప్రచురించినప్పుడు, ముందేమి జరగబోతుందో అన్న ఉత్సుకతతో పాఠకులు కథను చదువుతారు అన్న వూహ ఈః కథకు ప్రాణం]

—రచయితలు

## ప్రతిష్ఠ

అవాకులన్నీ
  చవాకులన్నీ
మహా రచనలై మహిలో నిండగ—
ఎగబడి చదివే పాఠకులుండగ
విరామ మెరుగక పరిశ్రమిస్తూ,
అహోరాత్రులూ అవే రచిస్తూ
ప్రసిద్ధికెక్కే కవి పుంగవులకు
వారికి జరిపే సమ్మానాలకు
బిరుదుల మాలకు
దుశ్శాలువకూ
కరతాళాలకు ఖరీదు లేదోయ్!

నరాల బిగువూ,
కరాల సత్తువ
నవలల వర్షం కురిపించాలని
అవి సినిమాగా తీయించాలని
నవలల, రచనల కార్ఖానాలను
ప్రారంభిస్తూ
తెగ వ్రా(యి)స్తూ

ఆంధ్ర పాఠకుల అలరించే యీ
అశేష రచనా విశేష మందున
సహజత్వానికి
సరళత్వానికి
నవరసాలకూ, కథాంశాలకూ
డిమాండు తగ్గే సూచన లేదోయ్!

—జొన్నవిత్తుల
రామలింగేశ్వరరావు

(శ్రీశ్రీ "ప్రతిజ్ఞ"కి పేరడీ)